క్లుప్తంగా

రేపు బొమ్మూరులో కంటి వైద్యశిబిరం

రాజమహేంద్రవరం రూరల్: కేశవభట్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బొమ్మూరులోని కొత్తపేట బత్తిన సుబ్బారావు కమ్యూనిటీ హాల్లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మెగా కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్టు ట్రస్ట్ వ్యవస్థాపకుడు కేశవభట్ల శ్రీనివాసరావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. వేమగిరి పరమహంస యోగానంద కంటి హాస్పిటల్, అకీరా హాస్పిటల్ డాక్టర్ ఎస్.ప్రభాకరరావు ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇస్తామన్నారు. అవసరమైన వారికి ఈనెల 23న ప్రముఖుల చేతుల మీదుగా కళ్లజోళ్లు పంపిణీ చేస్తామన్నారు. క్యాటరాక్ట్ సమస్య ఉన్నవారికి, తెల్లరేషన్ కార్డు దారులకు మాత్రమే పరమహంస యోగానంద కంటి హాస్పిటల్లో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తారన్నారు. లతాస్ డెంటిస్ట్ అండ్ డాంటిస్ట్ వైద్యులు డాక్టర్ జి.శామ్యూల్ సింసీ దంత పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

నేడు నర్సరీ రైతుల సమావేశం

కడియం: కడియపులంకలోని సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ కార్యాలయంలో మహాజన సభ ఏర్పాటు చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లా సత్యనారాయణ (చంటియ్య) తెలిపారు. శనివారం సాయంత్రం 5 గంటలకు జరిగే ఈ సమావేశానికి అసోసియేషన్ సభ్యులందరూ హాజరుకావాలని కోరారు.

ఆకెళ్ల శివప్రసాద్‌కు కందుకూరి పురస్కారం



సమావేశంలో మాట్లాడుతున్న జక్కంపూడి విజయలక్ష్మి

సీటీఆర్ఐ: ఆ నలుగురు, రంగమార్తాండ సినిమాలకు కథ, మాటలు రాసిన ఆకెళ్ల శివప్రసాద్‌కు కందుకూరి సాహితీ పురస్కారాన్ని అందజేస్తున్నట్లుగా కళాగౌతమి, తెలుగు సారస్వత పరిషత్ అధ్యక్షురాలు జక్కంపూడి విజయలక్ష్మి తెలిపారు. తన నివాసంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక సంహిత కళాశాలలో ఆకెళ్లకు ఈ పురస్కారం ప్రదానం చేస్తామన్నారు. అనేక టీవీ సీరియళ్లకు కథాసాహిత్యం అందించడమే కాకుండా, నవలలు, నాటకాలు, బాలసాహిత్యం, కథలు వంటి అనేక ప్రక్రియల్లో ఆకెళ్ల ప్రతిభ చూపారన్నారు. కార్యక్రమంలో బీవీఎస్ మూర్తి, భాను ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్స్ చైర్మన్ జక్కంపూడి సత్యనారాయణ, తెలుగుశాఖాధిపతి డాక్టర్ పీవీ సంజీవరావు, ఆధ్యాత్మికవేత్త చెవ్వాకుల వంశీకృష్ణ, విద్యార్థి సంఘ నాయకుడు చర్ల సీతారామనాయుడు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న వస్త్ర ప్రదర్శన



వస్త్రాలను పరిశీలిస్తున్న మహిళలు

రాజమహేంద్రవరం సిటీ: వసుధ ఫ్యాషన్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శన, విక్రయాలు మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని నిర్వాహకులు ప్రవీణ్ కుమార్, సీతాకాంత్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మాట్లాడుతూ జేఎన్ రోడ్డులోని జేకే గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ప్రదర్శన, అమ్మకాల్లో గృహిణులు, మహిళలు, విద్యార్థినులకు ఉపయోగపడేలా దేశ నలుమూలల నుంచీ ప్రఖ్యాతిగాంచిన సుమారు 50 మందికి పైగా డిజైనర్లు రూపొందించిన వస్త్రాలను ఉంచామన్నారు. ముంబై, ఢిల్లీ, అహ్మదాబాద్, జైపూర్, కోల్‌కతా, మధ్యప్రదేశ్, చెన్నై, హైదరాబాద్ నుంచి ప్రముఖ డిజైనర్లను తీసుకొచ్చి నగర ప్రజలకు లేటెస్ట్ డిజైనర్ వస్త్రాలను పరిచయం చేశామన్నారు. ఈ ప్రదర్శన ఆదివారం రాత్రి 9 గంటల వరకూ ఉంటుందన్నారు.

రేపు విద్యుత్ అంతరాయం

ధవళేశ్వరం: విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆదివారం ధవళేశ్వరంలోని పలు ప్రాంతాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నక్కపల్లి శామ్యూల్ తెలిపారు. ఇండస్ట్రియల్ కాలనీ, నేషనల్ హైవే, హార్లిక్స్ ఫ్యాక్టరీ, హనుమాన్ ఐస్ ఫ్యాక్టరీ, బాబా టైల్స్ తదితర ప్రాంతాల్లో సరఫరాకు ఉండదన్నారు.

యువకుడిపై దాడి

ధవళేశ్వరం: గొల్లపేటకు చెందిన యువకుడిపై ముగ్గురు వ్యక్తులు దాడి చేశారు. సంఘటనకు సంబంధించి ధవళేశ్వరం పోలీసులు తెలిపిన వివరాలు.. గొల్లపేటకు చెందిన నారపురెడ్డి రాకేష్ తన స్నేహితుడు పసుపులేటి గణేష్‌తో కలిసి ఇంటికి నడుచుకుంటూ వెళుతుండగా శీలి పాండురంగారావు, శీలా సాయి, మరో వ్యక్తితో కలిసి రాకేష్‌ను అసభ్య పదజాలంతో దూషించారు. దీనిపై ప్రశ్నించగా కర్రలతో రాకేష్‌ను విచక్షణారహితంగా కొట్టారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై వి.క్రాంతి కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

నేడు అన్నసమారాధన

ధవళేశ్వరం: గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం అన్నసమారాధన నిర్వహించనున్నట్లు దేవస్థానం మాజీ సాధనాల చంద్రశేఖర్(శివ) తెలిపారు.



అంబేడ్కర్ జయంతి వేడుకలో భాగంగా మోరంపూడి జంక్షన్‌లో వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్



ధవళేశ్వరం ఎంప్లాయిస్ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు



నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న కమిషనర్ దినేష్ కుమార్

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

- ఎంపీ మార్గాని భరత్‌రామ్
- ఘనంగా బాబాసాహెబ్ జయంత్యుత్సవం

రాజమహేంద్రవరం రూరల్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. అంబేడ్కర్ జయంతిని శుక్రవారం స్థానిక వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలోని ఎంపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, నక్కా శ్రీనగేష్.. అంబేడ్కర్ ఆశయాలను కొనియాడారు. కార్యక్రమంలో తెలుకుల గాండ్ల కార్పొరేషన్ చైర్‌పర్సన్ సంకిస భవానీ ప్రియ, నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, మాజీ ఫ్లోర్‌లీడర్ పోలు విజయలక్ష్మి, ఇన్నీసుపేట బ్యాంక్ వైస్ చైర్మన్ గేడి అన్నపూర్ణరాజు, ఆర్యాపురం అర్బన్‌బ్యాంక్ డైరెక్టర్లు మార్గాని సురేష్, బిల్డర్ చిన్నా, నగర యూత్ అధ్యక్షుడు పితా రామకృష్ణ, నగర ఎస్సీ, బీసీ సెల్ అధ్యక్షులు కాటం రజనీకాంత్, మజ్జి అప్పారావు పాల్గొన్నారు.

భావితరాలకు మార్గదర్శకుడు

రాజ్యాంగ రచనతో భావితరాలకు దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్, ఏపీగ్రీనింగ్అండ్‌బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ అన్నారు. మోరంపూడి జంక్షన్‌లో పార్టీ నాయకులు చీరా రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ జయంతిలో ఆయన పాల్గొన్నారు. అనంతరం వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. హుకుంపేట సొసైటీ చైర్‌పర్సన్ బొప్పన సుబ్బారావు, సభ్యుడు చీరారాజు, పార్టీ నాయకులు పెయ్యల రాజేష్, సుందరపల్లి అనిల్, పసలపూడి శ్రీనివాస్, అన్వేష్ పాల్గొన్నారు. కాతేరులో కొల్లి నరసింహారావు ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కోలమూరులో ఎస్సీనాయకులు ఉందుర్తి సుషేశ్వరరావు ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రూరల్ అసెంబ్లీ కోకన్వీనర్ యానాపు యేసు పాల్గొన్నారు. బాలాజీపేటలోని వార్డు సచివాలయంలోను, బొమ్మూరు అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ప్రముఖ న్యాయవాది గొందేశి శ్రీనివాసులురెడ్డి, వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ముద్దాల అను, మాజీ ఉపసర్పంచ్ దాకే శ్రీనివాస్ పాల్గొన్నారు.

నగరంలో..

కంబాలచెరువు: స్థానిక కోటగుమ్మం సమీపంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకల్లో జిల్లా విద్యాశాఖ సూపరింటెండెంట్ ఉమామహేశ్వరరావు, కార్యాలయ సూపరింటెండెంట్టు నాగేశ్వరరావు, రాజకుమారి, అర్బన్ రేంజ్ డీఐ బి.దిలీప్ కుమార్ పాల్గొన్నారు. కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాల, ఆచార్య ఎన్‌జీ.రంగా వ్యవసాయ కళాశాలలో వేడుకలు జరిగాయి.

రూరల్‌లో మండలంలో..

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరులోని 220 సబ్‌స్టేషన్ ఆవరణలో ఏపీ ట్రాన్స్‌కో ఎస్ఈ ఏ.గురుబాబు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. ఏఏఓ బాలసుబ్రహ్మణ్యం, జేఏఓ కేవీ రమణ, డీఈలు పాల్గొన్నారు. బొమ్మూరు పాత పేటలో బాబూ జగ్జీవన్‌రామ్ యూత్ ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు ప్రముఖ న్యాయవాది గొందేశి శ్రీనివాసులు రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎంఆర్‌పీఎస్ ఇన్‌చార్జి ముమ్మిడివరపు చిన సుబ్బారావు, మాజీ సర్పంచ్ మత్సేటిప్రసాద్, వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ముద్దాల అను పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాటిలైట్‌సిటీలో మాజీ సర్పంచ్ రుంకాని రమణమ్మ, కలిశెట్టి అప్పలనాయుడు, దండండి ప్రభు పాల్గొన్నారు. పిడింగొయ్యి జైహింద్‌నగర్‌లో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో 40 అడుగుల అంబేడ్కర్ భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేసి క్షీరాభిషేకం చేశారు. దేవీచౌక్ సమీపంలోని జిల్లా పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి డాక్టర్ ఎస్‌టీజీ సత్య గోవింద్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.



ఎంపీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న ఎంపీ మార్గాని భరత్‌రామ్



బొమ్మూరు 220 కేవీ సబ్‌స్టేషన్ వద్ద ఏపీ ట్రాన్స్‌కో ఎస్ఈ గురుబాబు తదితరులు



జేగురుపాడులో పుష్పాంజలి ఘటిస్తున్న యాదల సతీష్‌చంద్రస్టాలిన్ తదితరులు

పలు చోట్ల ర్యాలీలు

సీటీఆర్ఐ: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని బేడ, బుడగ జంగాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సమితి జిల్లా అధ్యక్షుడు వీర్లపల్లి ఏసు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జై భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు కురువెళ్ల భానుచందర్ పాల్గొన్నారు. క్వారీ మార్కెట్‌లో మాసా రామ్‌జోగ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ఖజానాశాఖ కార్యాలయంలో జిల్లా ఖజానా, లెక్కల అధికారి ఎన్.సత్యనారాయణ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ కృష్ణానగర్‌లోని పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన అంబేడ్కర్ చిరస్మరణీయులని రాజమహేంద్రి పరిరక్షణ సమితి అధ్యక్షుడు టీకే విశ్వేశ్వర రెడ్డి అన్నారు. క్వారీ ఏరియాలో అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.

అంబేడ్కర్ అడుగుజాడల్లో అందరూ పయనించాలని ఎంపీ భరత్ రామ్ అన్నారు. నగరంలో పలుచోట్ల జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

ధవళేశ్వరంలో..

ధవళేశ్వరం: గ్రామంలోని ఎంప్లాయిస్ కాలనీ, ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ వద్ద జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకలలో డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు సంబూరి రవి, గూటం రాజు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ చేశారు. శ్రీరంగం బాలరాజు, పసుపులేటి దేవి, గునిపె అశోక్, ముత్యాల జాన్, విశ్రాంత డీఎస్పీ అరిగెల ప్రసాద్ పాల్గొన్నారు. ధవళేశ్వరం లాక్‌లైన్ క్వార్టర్స్‌లో మోర్త పావనమూర్తి ఆధ్వర్యంలో జరిగింది. జనసేన జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరజాల వీర్రాజు, దళిత నాయకుడు నక్కా రాజబాబు పాల్గొన్నారు. కాటన్‌పేట, తదితర ప్రాంతాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకులు ఘనంగా నిర్వహించారు. ధవళేశ్వరం బస్టాండ్ వద్ద అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు (బాబు), ప్రముఖ న్యాయవాది గొందేశి శ్రీనివాసులురెడ్డి, జిల్లా జనసేన అధ్యక్షుడు కందుల దుర్గేష్ పాల్గొన్నారు. సుబ్బయ్యమ్మపేటలో సెవన్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.

కడియం మండలంలో..

కడియం: జేగురుపాడులో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్‌చంద్రస్టాలిన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. ఎంపీటీసీ ఆకుల సుధాకర్, మద్దుకూరి బాబు, బళ్ళ అన్నవరం, మోటుక కృష్ణ, నిచ్చెనకోళ్ళ గోవిందు పాల్గొన్నారు. దుళ్లలో జరిగిన వేడుకల్లో సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, ఉపసర్పంచ్ తోకల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్‌లు గుర్రపు సత్యనారాయణ, దూడల నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ తోకల వీరవెంకట్రావు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు (బాబు) కడియంలోని తన కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. కడియం గంగారావు, మంగు వరప్రసాద్, సిరంశెట్టి మూర్తి, బొమ్మిరెడ్డి సత్తిబాబు, పున్నమరాజు వీర్రాజు, శ్రీధర్ శంకర్ పాల్గొన్నారు. వెంకాయమ్మపేటలో సతీష్‌చంద్రస్టాలిన్, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ ఈలి గోపాలం, జేసీఎస్ చైర్మన్ తాడాల విష్ణుచక్రవర్తి, నర్సరీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి శివాజీ, పార్టీ నాయకులు వార రాము, ఊటుకూరి శైలజ పాల్గొన్నారు. దామిరెడ్డిపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. వీరవరం పంచాయతీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ దొంతంశెట్టి వీరభద్రయ్య పుష్పాంజలి ఘటించారు. పొట్టిలంకలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. శాప్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర, స్థానిక నాయకులు కొత్తపల్లి వేంకటేశ్వరరావు, ఈలి శ్రీను, కలిదిండి గోవిందు, బడుగు సత్తిబాబు, నక్కా వెంకట రత్నరాజు పాల్గొన్నారు. వేమగిరి గట్టుపై జంగా వినోద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతిలో జనసేన జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ పాల్గొన్నారు. కడియం ఎస్సీపేటలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు తహసీల్దార్ ఎం. సుజాత, పోలీసు ఇన్‌స్పెక్టర్ పీవీజీ తిలక్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు.

ప్రకటన

450 మందికి వైద్యసేవలు



శిబిరంలో వైద్యసేవలందిస్తున్న డాక్టర్లు

రాజమహేంద్రవరం రూరల్: శాటిలైట్ సిటీలోని జక్కంపూడి రామ్మోహనరావు కమ్యూనిటీ హాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం కిమ్స్‌హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్వర్ణ రామ్మోహన్ సహకారంతో గుడ్‌కేర్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం నిర్వహించారు. కిమ్స్ హాస్పటల్ వైద్యులు 450 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. వారికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. గుడ్‌కేర్ హెల్పింగ్ సొసైటీ ప్రతినిధి కావూరి వరలక్ష్మి మాట్లాడుతూ స్వర్ణ రామ్మోహన్‌కు, కిమ్స్ హాస్పిటల్స్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు కావూరి సురేష్ కుమార్, రాజమండ్రి జిల్లా అధ్యక్షుడు వీరంశెట్టి ప్రసాద్ (సాంసంగ్ ప్రసాద్), విమెన్ వింగ్ అధ్యక్షురాలు సుశీలా దేవి(గగన), మెన్స్‌వింగ్ అధ్యక్షుడు సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం అభివృద్ధిలో రాజీవద్దు

- ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిద్దాం
- ఎంపీ భరత్‌రామ్



మాట్లాడుతున్న ఎంపీ భరత్‌రామ్

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరం అభివృద్ధిలో ఏ ఒక్కరూ రాజీపడొద్దని, ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మనదేనని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలోని ఎంపీ కార్యాలయంలో 24, 36, 37, 40 వార్డులకు సంబంధించి వార్డు ఇన్‌చార్జులు, వలంటీర్లు, కన్వీనర్లు, నాయకులు, వార్డు ఎమెనిటీస్, ప్లానింగ్ కార్యదర్శులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. గత టీడీపీ హయాంలో వార్డులు ఎలా ఉండేవి, వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ఎలా అభివృద్ధి జరిగిందనే విషయాలను ఎంపీ భరత్ ఆయా వార్డు బాధ్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే డివిజన్లలో సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడారు. అరవ సురేష్, అజ్జవరపు మరిడయ్య, పాటిల్ కాంతారాం, బెజవాడ రాజ్ కుమార్, అజ్జరపు శ్రీను, ఏఈ శ్రీనివాస్, గుంటముక్కల రాజు, నందెం స్వామి, సుబ్బవరపు సూరిబాబు, సోడదాడి సుందర్ సింగ్, దుంగా మంగాలక్ష్మి, ఏఈ పిల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు ఎస్‌బీఐ వితరణ



గ్రైండర్లు, కుక్కర్లు అందజేస్తున్న బ్యాంక్ డీజీఎం సురేష్ ప్రభు

రాజమహేంద్రవరం సిటీ: అంబేడ్కర్ ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు మనమంతా కృషి చేయాలని ఎస్‌బీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ సురేష్ ప్రభు అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని పేబ్యాక్ టుద సొసైటీ నినాదాన్ని అనుసరిస్తూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ బాలుర, బాలికల వసతి గృహాలకు అవసరమైన గ్రైండర్లు, కుక్కర్లు అందజేశారు. కంబాల చెరువు బ్రాంచ్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కుంచే యశ్వంత్, డీజీఎస్ సుందర్ రావు, సీఎంహెచ్ ఆర్. శ్రీనివాస్, స్టాఫ్ యూనియన్ రీజినల్ సెక్రటరీ అప్పారావు పాల్గొన్నారు.

రూ.60 లక్షలతో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తాం

సీటీఆర్ఐ: గోకవరం బస్టాండ్ వద్ద రూ.60 లక్షలతో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని, ఈ సెంటర్‌కి అంబేడ్కర్ సెంటర్‌గా నామకరణం చేస్తామని ఎంపీ భరత్‌రామ్ తెలిపారు. ఆ ప్రాంతంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీ భరత్, నగరపాలక సంస్థ కమిషనర్ దినేష్‌కుమార్, డీఆర్ఓ నరసింహులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాధవీలత సూచనలు మేరకు ఈ సెంటర్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ కమిషనర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ సెంటర్ అభివృద్ధికి రూ.60 లక్షలతో ప్రాజెక్ట్ సిద్ధం చేశామన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జి.జనార్దనరావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేఎస్ జ్యోతి పాల్గొన్నారు.

మహనీయుల పేరిట పురస్కారాలు

సీటీఆర్ఐ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురు సంఘ సేవకులకు మహనీయుల పేరిట పురస్కారాలు ప్రదానం చేశారు. స్థానిక వై.జంక్షన్ వద్ద గల ఆనం రోటరీహాల్లో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు సానబోయిన రామారావు మాట్లాడుతూ సమాజానికి సేవ చేస్తున్న వారికి అవార్డులు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. పూలే, అంబేడ్కర్ సేవా పురస్కారాన్ని కేకే సంజీవరావుకు, పూలే అవార్డును గుత్తుల సుబ్రహ్మణ్యానికి, అంబేడ్కర్ అవార్డును కొంకి రమేష్‌కు, బాబూ జగ్జీవన్‌రామ్ అవార్డును వైరాల అప్పారావుకు, సర్దార్ గౌతు లచ్చన్న పురస్కారాన్ని అసదుల్లా అహ్మద్‌కు, బత్తిన సుబ్బారావు అవార్డును కె.లాజరుకు అందచేశారు. ప్రముఖ అంబేడ్కర్‌వాది జేబీ రాజు సంఘం వైస్ చైర్మన్ ఎల్‌వీ ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు డి.జార్జి ఆంటోని పాల్గొన్నారు.

ఉత్సాహంగా సమైక్య యాత్ర

సీటీఆర్ఐ: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యవేదిక కన్వీనర్ అజ్జరపు వాసు నాయకత్వంలో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవ సమైక్య యాత్రను అడిషనల్ ఎస్పీ సోమశేఖర్ జెండాను ఊపి ప్రారంభించారు. స్థానిక వై.జంక్షన్ నుంచి గోకవరం బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వరకు నీలి జెండా కవాతు సాగింది. అనంతరం అక్కడి అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.

చలివేంద్రాల ప్రారంభం

రాజమహేంద్రవరం సిటీ: వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో అవసరమని ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. నల్లమందు సందులో చాంబర్ ఆఫ్ కామర్స్ డైరెక్టర్, హితకారిణి సమాజం డైరెక్టర్ మద్దు సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): స్థానిక ఐదుబళ్ల మార్కెట్ సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పెయింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గొందేశి పూర్ణచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు గొందేశి శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు.

ధవళేశ్వరం: మదర్ థెరిస్సా దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీథియేటర్ వీధిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గొందేశి శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు.

బీజేపీ విధానాలను తిప్పికొడదాం

ప్రకాశం నగర్: అంబేడ్కర్ స్ఫూర్తితో బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొడదామని సీపీఎం, సీపీఐ ప్రచార భేరిలో పలువురు వక్తలు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని కాపాడాలని, లౌకిక వ్యవస్థను పరిరక్షించాలంటూ ఆ పార్టీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార భేరి మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గోకవరం బస్టాండ్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహం నుంచి గణేష్ చౌక్ అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు ర్యాలీ చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు టి.అరుణ్, టి.మధు పుష్పాంజలి ఘటించారు.

కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ
డి.నెం.2-26-1, వార్డు నెం.5, 50 బిల్డింగ్స్ సెంటర్, శ్రీనగర్, కాకినాడ-533003.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
(1). శ్రీ గొలుగూరి శ్రీ శివ సాయి రెడ్డి (ఋణగ్రహీత), తండ్రి: గొలుగూరి సూర్యారెడ్డి, డి.నెం. 1-36, సత్యభామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదురుగా, రావులపాలెం, ఆంధ్రప్రదేశ్-533238. (2). గొలుగూరి సూర్యారెడ్డి (సహ-ఋణగ్రహీత), తండ్రి: సత్తిరెడ్డి, డి.నెం. 74 7 6 1, మల్లయ్యదొడ్డి రోడ్డు, ఊబలంక, రావులపాలెం, ఆంధ్రప్రదేశ్-533238.(3). శ్రీమతి గొలుగూరి కల్యాణి రెడ్డి (హామీదారు), భర్త: జి. సూర్యారెడ్డి, డి.నెం. 74-7-6/1, ప్రకాష్ నగర్, లేడీస్ క్లబ్ ఎదురుగా, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్-533101. (4). శ్రీమతి తోట చంద్రవతి (హామీదారు), భర్త: మాలేశ్వరరావు, డి.నెం. 6 279, బంగారు పోతుమ్మ గుడి వీధి, రావులపాలెం, ఆంధ్రప్రదేశ్-533238.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, రావులపాలెం బ్రాంచ్ నుండి శ్రీ గొలుగూరి శ్రీ శివ సాయి రెడ్డి, తండ్రి: గొలుగూరి సూర్యారెడ్డి పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ఈ తేది నాటికి వడ్డీతో కలిపి బకాయి మొత్తం	వడ్డీ రేటు
ఎడ్యుకేషన్ లోన్ అకౌంట్ నెం. 3265977000010	రూ. 10,00,000/- తేది: 28/12/2016	రూ.14,10,353.96/- తేది: 23-03-2023	10.90(RLLR)% + 2% (పీనల్ వడ్డీ)

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ వద్ద ఋణాన్ని తేది 28-02-2023న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.14,10,353.96 (అక్షరాల పద్నాలుగు లక్షల పది వేల మూడు వందల యాభై యూడు రూపాయలు మరియు తొంభై ఆరు పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద ఆస్తి... [illegible]

తేది: 23.03.2023, ప్రదేశం: కాకినాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్